# పేదరికం నిర్మూలించేలా కేంద్ర బడ్జెట్

## ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు




2లో..


# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం

కర్నూలు | నంద్యాల

ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


## నాడు శిల్పా అడ్డా..

# నేడు ఫరూఖ్ గడ్డ..!

- నందమూరి నగర్, శిల్పా నగర్ లో గత కొన్నేళ్లుగా శిల్పా కుటుంబానిదే హవా
- మంత్రి ఫరూక్ మాయాజాలంతో 38 వార్డు అంతా టీడీపీ వైపు



నంద్యాల, ఫిబ్రవరి 22(హంస వాయిస్)

అది శిల్పా కుటుంబానికి మంచిపట్టున్న ప్రాంతం. ఏ ఎన్నిక జరిగిన ఆ ప్రాంతంలో శిల్పా కుటుంబానికి మెజారిటీ వచ్చేది. అలాంటి కంచుకోటపై మంత్రి పరుగ్ దృష్టి పెట్టారు. చురుకైన నాయకత్వాన్ని ఇన్చార్జిగా నియమించారు. భారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అది శిల్పా కుటుంబానికి మంచిపట్టున్న ప్రాంతం. ఏ ఎన్నిక జరిగిన ఆ ప్రాంతంలో శిల్పా కుటుంబానికి మెజారిటీ వచ్చేది. అలాంటి కంచుకోటపై మంత్రి పరుగ్ దృష్టి పెట్టారు. చురుకైన నాయకత్వాన్ని ఇన్చార్జిగా నియమించారు. భారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వాడు మొత్తాన్ని తన వైపు తిప్పకోవడంలో సఫలీకృతం అయ్యారు. ఎన్నో ఏళ్లుగా ఒకే పార్టీకి జండా మోసామని, కానీ ఎప్పుడూ కూడా తమ వార్డు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, మొదటిసారి తమ వార్డు అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోందని వార్డు ప్రజలు చెబుతున్న వైనంపై హంస వాయిస్ ప్రత్యేక కథనం... 2లో..



## ఆర్యవైశ్య సాంప్రదాయాలను

# యువత కొనసాగించాలి

- కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు
- అవోప ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది
- ఆర్యవైశ్య సామాజిక వర్గంలో క్రమశిక్షణ ఉంటది
- నేటి యువత దాన్ని ముందుకు తీసుకెళ్లాలి 8లో..
- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వెల్లడి




కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):

ఆర్యవైశ్య సాంప్రదాయాలను నేటి యువత కొనసాగించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు. శనివారం టీజీ వెంకటేష్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో ఉన్న ఆర్య ఫంక్షన్ హాల్ లో కర్నూలు ఆవోప ఆధ్వర్యంలో టి జి లక్ష్మి వెంకటేష్ ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.



2లో..

## కలిసి కట్టుగా నంద్యాల జిల్లా

# అభివృద్ధికి కృషి చేద్దాం

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

## ప్రతి జర్నలిస్ట్ సంక్షేమ పథకాలు

# సద్వినియోగం చేసుకోవాలి

- సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ
- ఈ శ్రామ్ కార్డును జర్నలిస్ట్ లు నమోదు చేసుకోండి
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ 8లో..





# కలిసి కట్టుగా నంద్యాల జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**నంద్యాల, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):** నంద్యాల జిల్లా అభివృద్ధికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి కట్టుగా పనిచేద్దాం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశ లు పెట్టుకున్నారని వారి ఆశలు వమ్ముచేయకుండా , సమస్యలు పరిష్కరించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగుదాం అన్నారు. ప్రతి పథకం అమలు, నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన కు 5 శాతం అమలు చేయాల్సిందేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికతో ప్రజలకు మేలు చేసేందుకు ముందుకు నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బి వి సుబ్బారెడ్డి, నంద్యాల మూడవ పట్టణ బీజేపీ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలించేలా కేంద్ర బడ్జెట్

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 22(హంస వాయిస్):**

పేదరికం నిర్మూలించేలా కేంద్ర బడ్జెట్ ఉంటుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మౌర్య ఇన్ హోటల్ నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వినూత్నంగా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేదరిక నిర్ములన మౌలిక మార్పులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ ఉంటుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉంటుందన్నారు. పేదరిక నిర్మూలన, రైతు సంక్షేమం, ఉపాధికల్పన, మధ్య తరగతి ప్రజలకు పన్ను మినహాయింపు లాంటి వాటికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. 14 లక్షల కోట్ల నుండి 50 లక్షల కోట్లకు బడ్జెట్ పెరిగిందన్నారు. రాష్ట్రాలకు ఫించన్లు, మౌలిక వసతులకు కేంద్రం కేటాయిస్తుందన్నారు.

ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు ఆరోగ్య భద్రత కేటాయిస్తుందన్నారు. భారత ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు.

ఏపీకీ కేంద్ర బడ్జెట్ లో 2004 2015కి తక్కువ నిధులు ఇచ్చారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 23 శాతం నిధులు పెంచారన్నారు. ఏపీ అభివృద్ధి పై కేంద్రం దృష్టి పెట్టిందన్నారు. రూ.30 వేల కోట్లు పోలవరం, రాజధాని అభివృద్ధికి కేటాయించిందన్నారు. బీజేపీ 32 శాతం నుంచి 41 శాతానికి పెంచిందన్నారు. రైల్వే, స్మార్ట్ సిటీ, కారిడార్ ల అభివృద్ధి చేపట్టిందన్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల తో అభివృద్ధి చర్యలు చేపట్టిందన్నారు. శ్రీశైలం అభివృద్ధికి 125 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. పేదలకు జనధన్ ఖాతాలు అందించారన్నారు. ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని ఇళ్ళు ఏపీ కీ ఇచ్చారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందిచ్చేందుకు నిధులు ఇచ్చారన్నారు. అయుష్మాన్ భారత్ సేవలను అందించేందుకు కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ ఇబ్బందులకు గురించేస్తున్నాయన్నారు. ఈ విషయం పై రాష్ట్ర పభుత్వం దృష్టికి తీసుకెళ్ళామన్నారు. పీఎం కిసాన్ సమృద్ధి యోజన ద్వారా రైతులకు అందిస్తుందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ ప్రభుత్వం నీటి దోపిడికి పాల్పడుతోందని ఏపీ ప్రజలను దోపిడీ దారులుగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ సీఎం ఇప్పుడు మీరు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకుంటారా..? రాయలసీమ వెనకబటుతనంపై గతంలో అయన మాట్లాడిని మాటలు అబద్ధం అంటారా..? రాయలసీమ ప్రజలు త్యాగాలు చేసి శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మించిన వారు నీరు వాడుకొనే స్థితిలో లేరన్నారు. ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను తీర్చలేక పోయారన్నారు. హామీలను తీర్చలేకే ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి బాధ్యత రహితమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి బేషరతుగా ఏపీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ ని ప్రజలు పక్కన పెట్టడం ఖాయమన్నారు. వైఎస్సార్సీపీ పార్టీకి ప్రజలు ఘోరమైన తీర్పునిచ్చారన్నారు. సోషల్ మీడియా ద్వారా మంత్రలను టార్గెట్ చేస్తున్నారన్నారు. మీరు బడ్జెట్ బాగా పెట్టింటే మీ ఆర్థిక శాఖ మంత్రి ఎందుకు ఓడిపోయారు...? అని ప్రశ్నించారు. ఆరోగ్య శాఖ మంత్రిని టార్గెట్

చేస్తున్నారన్నారు. నెలలో 28 రోజులు జిల్లా హాస్పిటల్స్ సందర్శించిన మంత్రులు ఎవరు లేరు..?అన్నారు. మీరు పాలన చేసింటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. వైసీపీ జగన్ ఎమ్మెల్యేలు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదన్నారు. 67 మంది ఎమ్మెల్యేలు ఉన్నపుడు అసెంబ్లీ వెళ్లకుండా జగన్ మోహన్ రెడ్డి..? 2 సంవత్సరాలు పాదయాత్ర కు వెళ్లారన్నారు..? ఇద్దరు ఎంపీలతో బీజేపీ పార్లమెంట్ వేళల్లేదా..? ఏపీలో ఇద్దరు ఎమ్మెల్యే లతో అసెంబ్లీ వెళ్ళలేదా..? వైసీపీ కీ చిత్తశుద్ధిలేదు..?

మీరు నిర్ణయాత్మక ప్రతిపక్ష పాత్ర పోశించరా...? అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి , జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు రామస్వామి, జివిస్ నాగరాజు, సాయి ప్రదీప్, విట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు శిల్పా అడ్డా.. నేడు ఫరూఖ్ గడ్డ..!

## యువనేత ఎన్ఎండీ ఫిరోజ్, న్యాయవాది బాబురావు సూచనతో దూసుకుపోతున్న తాడికొండ బుగ్గ రాముడు పలు అభివృద్ధి కార్యక్రమాలతో వార్డు అభివృద్ధికి శ్రీకారం

**నంద్యాల, ఫిబ్రవరి 22(హంస వాయిస్)**

నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్, నందమూరి నగర్ శిల్పా కుటుంబానికి కంచుకోట. మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి హయాం నుంచి నేటి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి వరకు ఆ కుటుంబానికి ఆ కాలనీలు అండగా నిలిచాయి. ఏ ఎన్నిక జరిగిన మెజార్టీ మాత్రం శిల్పా కుటుంబానికి దక్కేది. టౌన్ మొత్తం టిడిపికి మెజార్టీ వచ్చిన అవార్డుల్లో మాత్రం శిల్పా కుటుంబానికి మాత్రమే మెజార్టీ వచ్చేది. అలాంటి వార్డులు ఇప్పుడు టీడీపీ వైపు మళ్లాయి. ఈ కాలనీలో టిడిపి వైపు వెళ్లడం వెనక మంత్రి ఫరూక్ మాయాజాలం చాలా ఉంది.

**చిరుకైన నాయకత్వం నియామకం:**

**నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ను తమ వైపు తిప్పకునేందుకు మంత్రి ఫరూక్ తో పాటు ఆయన కుమారుడు ఫిరోజ్ తెర వెనుక చాలా కసరట్టు చేసినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా వార్డులో పట్టు కోసం చురుకైన నాయకత్వం అవసరమని భావించారు. అందులో భాగంగానే న్యాయవాది నందం బాబురావు సూచనతో బుగ్గ రాముడుని 38వ వార్డు ఇన్చార్జిగా నియమించారు. అలాగే వార్డులో ప్రజల అవసరాలు ఏమేమి ఉన్నాయో..? సమస్యలు ఏమేమి ఉన్నాయో..? వారి ద్వారా అన్ని గుర్తించి జాబితా చెప్పించుకున్నారు.**





వార్డ్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం: 38వ వార్డులోని నందమూరి నగర్, వైయస్సార్ నగర్ లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై మంత్రి ఫరూక్ మొదట ఫోకస్ పెట్టారు. ప్రధానంగా రహదారులు, మురికి కాలువలు, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు అవార్డులో ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించారు. ప్రస్తుతం మా వార్డులో రెండు కోట్ల విలువచేసే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అలాగే వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పెన్షన్లు పెద్ద మొత్తంలో మంజూరు చేయించారు. అలాగే ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అర్హులకు అందేలా చర్యలు తీసుకున్నారు. గత కొన్నేళ్లుగా ప్రజల సమస్యలను, అవసరాలను గుర్తించి పరిష్కరించిన దాఖలాలు లేవని కాలనీవాసులు చెబుతున్నారు. మొదటిసారి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు.

**టిడిపి వైపు ప్రజలు చూపు:**

వైసీపీకి కంచుకోటగా ఉన్న వైఎస్సార్ నగర్, నందమూరి నగర్ లో సుమారు 5000 ఓట్లకు పైగా ఉన్నాయి. ప్రతి ఎన్నికలో శిల్ప కుటుంబం ఏ పార్టీ నుంచి పోటీ చేసిన వారికే మెజార్టీ ఇస్తూ వచ్చారు. అయితే ఈసారి పరిస్థితులు కారు మారు అయ్యేలా కనిపిస్తున్నాయి. మంత్రి ప్రత్యేక చొరవతో ప్రజల సమస్యల పరిష్కారానికి నడుము బిగించడం, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం, చురుకైన నాయకత్వాన్ని నియమించడం తో వార్డు ప్రజలంతా టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్టు పలువురు చర్చించుకుంటున్నారు. రేపు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పకుండా టిడిపికి భారీ మెజార్టీ వస్తుందని చెబుతున్నారు.

**, ఫిరోజ్ ను ఎమ్మెల్యేగా చూడడమే తమ లక్ష్యం: బుగ్గ రాముడు, 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్**

మంత్రి ఫరూక్ అండదండలతో 38వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దశాబ్దాలుగా రోడ్లు, మురికి కాలువలు లేని ప్రాంతాలకు రోడ్లు వేస్తున్నాం. మురికి కాలువలు నిర్మిస్తున్నాం. తాగునీటి సమస్యను తీరుస్తున్నాం. మొత్తం మీద వార్డుల్లో దీర్ఘకాలికంగా తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాం. అలాగే సీనియర్ న్యాయవాది నందం బాబురావు సూచనలతో వాటిల్లో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఈసారి తప్పకుండా టిడిపికి భారీ మెజార్టీ వస్తుంది. యువనేత ఎన్ఎండీ ఫిరోజ్ ను ఎమ్మెల్యేగా చూడడమే తన లక్ష్యం. ఆ దిశగా పార్టీ బలోపేతం కోసం మంత్రి, ఆయన కుమారుడి సహకారంతో కృషి చేస్తున్నా. వారి ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి వైయస్సార్ పేరుతో కాలనీ ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు పట్టాలు ఇచ్చినప్పటికి ఫరూఖ్ మాయజాలం ముందర పనిచేయలేదు..

**సుమారు 5000 ఓట్లు ఉన్న నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ కాలనీలో మంత్రి ఫరూక్ గెలిచినప్పటినుంచి ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు..**

**తాడికొండ బుగ్గ రాముడుపై వైసీపీ ప్రభుత్వంలో అనేక కేసులు పెట్టి, అవమానించినప్పటికీ ఫారూఖ్ పై మరియు టీడీపీపై మక్కువతో అవార్డులో అధిక మెజార్టీని తెప్పించి తన సత్తా చాటుకున్నాడు..**

**2029 సాధారణ ఎన్నికల్లో మంత్రి కుమారుడైన Nmd ఫిరోజ్ ను నంద్యాల ఎమ్మెల్యేగా చూడాలని ఆశయంతో పనిచేస్తున్నట్లు తెలియజేశాడు..**

**న్యాయవాది నందం బాబురావు,Nmd ఫరూఖ్ ప్రోత్సాహంతో నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ కాల్వలు,త్రాగునీరు సమస్య మరియు ఇల్లు లేని మహిళలకు ఇళ్ల పట్టాలు ఇప్పించే విధంగా కృషి చేస్తున్నారు..**

**కాలనీ వాసులందరికీ చక్కని ఉపాధి కల్పించి వారి కుటుంబ అవసరాల నిమిత్తం చేదోడువాదులుగా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు..**

## తిరుమల, తిరుపతి దేవస్థానం నిధుల దుర్వినియోగం పై సిబిఐ విచారణ వేయాలి

### ప్రజా పరిరక్షణ సమితి డిమాండ్

కర్నూలు , ఫిబ్రవరి 22, (హంస వాయిస్ ):



తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు, దుర్వినియోగం పై సిబిఐ విచారణ చేపట్టి, ప్రజల సొమ్మును, బంగారాన్ని బాధ్యతరహితంగా కాపాడాలి అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు బలరాం అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఆధ్యాత్మికంగా వున్నా, పుణ్యక్షేత్రం గా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రఖ్యాతి ఘటించింది. ప్రపంచంలోనే శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు, వేసే కానుకలకు,రక్షణ కల్పించే బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై కలదు విద్యా, వైద్యాన్నికి ఖర్చు పెట్టే వాటిపైన సిబిఐ విచారణ చేపట్టాలని కోరారు. భక్తుల కానుకలపై భద్రత కల్పించాలని కోరారు.కొందరు ఎంమ్మెల్యే ఎంపీ.లు తిరుమల దేవస్థానం లేటర్, ప్యాడ్స్ బినామీలకు ఇచ్చి అమ్ముకొంటున్నారు, వి ఐ పి లెటర్స్ పై సిబిఐ విచారణ చేపట్టాలి అని అన్నారు.దేశావ్యాప్తంగా,శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల నిధులపై సిబిఐ విచారణ చేయాలి, గౌరవ ముఖ్యమంత్రివర్యులు, నారచంద్రబాబు నాయుడు ,గౌరవ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల, తిరుపతి దేవస్థానం పై సిబిఐ, విచారణ చేపట్టి, తిరుమల తిరుపతి దేవస్థానం ను పరిరక్షణ చేపట్టే బాధ్యత ప్రభుత్వం పై కలదు. అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు k బలరాం కోరారు.








## బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 22, (హంస వాయిస్ ):

బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కార్మిక కర్షక భవన్ నందు సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్ రాధాకృష్ణ అధ్యక్షతన సిఐటియు జిల్లా కౌన్సిల్ సమావేశం సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ సమాజాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నా డని విమర్శించారు. మైనార్టీలపై దాడులు చేస్తూ మైనార్టీలకు రక్షణ లేకుండా చేస్తున్నారని అన్నారు. సమాజాన్ని ఐక్యంగా ఉంచే బాధ్యత కార్మిక వర్గానిదే నని అన్నారు. నరేంద్ర మోడీ లేబర్ కోడ్లను తీసుకొని వస్తూ కార్మికులకు రక్షణ లేకుండా చేస్తున్నాడని అన్నారు. లేబర్ కోడ్స్ కనుక అమలు అయితే కార్మికులు కట్టు బానిసలుగా మారాల్సిందేనని అన్నారు. గత 20 సంవత్సరాలుగా కనీస వేతనాలు అమలు చేయడం లేదని గతంలో జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదని, నేడు చంద్రబాబు నాయుడు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కనీస వేతనాల జీవో విడుదల చేయడానికి ప్రభుత్వానికి ఒక పైసా కూడా ఖర్చు కాదని కానీ పెట్టుబడిదారులకు లొంగిపోయి కనీస వేతనాలు అమలు జరగకుండా చూస్తున్నాడని విమర్శించారు. కార్మిక హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని కార్మిక వర్గ పోరాటాలను మరింత ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రాష్ట్రస్థాయి సిఐటియు కార్యకర్తల కర్నూల్ లో నిర్వహిస్తున్నామని వర్క్ షాపు జయప్రదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంగన్వాడి ఆశ, మధ్యాహ్న భోజనం స్కూల్, స్కావెంజర్స్ రంగాలలో వస్తున్నటువంటి ఉద్యమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు, పి ఈరన్న, సిహెచ్ సాయి బాబా, నాగేశ్వరరావు, ఎం గోపాల్, విజయ్, నారాయణస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరోచిత మరణం



ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 (హంస వాయిస్):

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మరణం విరోచిత మనీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల నంద్యాల జిల్లా అధ్యక్షుడు అమీర్ భాష అన్నారు శనివారము పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వర్ధంతిని నిర్వహించారు స్వాతంత్ర సమరంలో మొదటి స్వాతంత్ర సమరయోధుడుగా గుర్తింపు పొందిన నరసింహారెడ్డి కోయిలకుంట్ల జుర్రేరు వంక వద్ద బ్రిటిష్ పాలకులచే ఉరి తీయబడి వీరోచిత మరణం పొందారని అమీరు భాష తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంఈఓ శోభా వివేకవతి నేషనల్ గ్రీన్ కాప్స్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## బీసీ కృష్ణకు రంగస్థల కళాకారుల శ్రద్ధాంజలి

కర్నూలు , ఫిబ్రవరి 22, (హంస వాయిస్ ):

కళామతల్లి ముద్దుబిడ్డ కర్నూలు నివాసి సుమధుర గాయకులు ఎన్టీఆర్ అవార్డు గ్రహీత స్వర్గీయ బీసీ కృష్ణ సంస్మరణ సభ ఈరోజు కర్నూలు నగరం నందలి మద్దూర్ నగర్ లో గల సూరన్న తోట యందు కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్రపు సాల అంకయ్య, నిర్వాహక కార్యదర్శి, బైలు పుల షఫీయుల్లా ఆధ్వర్యంలో రంగస్థలం కళాకారులు, కర్నూలు గాయనీ గాయకులు తెలుగు తోట అధ్యక్షులు జె ఎస్ ఆర్ కే శర్మగారు, రంగస్థల నటులు, సిహెచ్ చంద్రన్న, వివి రమణారెడ్డి, గజల్ గాయకులు నియమతుల్లా,,, ,తెలుగుదేశం సాంస్కృతిక వ్యవహారాల అధ్యక్షులు,పి.హనుమంతరావు చౌదరి, ముఖ్య అతిథులుగా,,,,,,, హజర్రై,,,,కీర్తిశేషులు గాన గంధర్వులు బీసీ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రవీంద్ర భారతి వేదికపై దాదాపు 8 రోజులు ఘంటసాల పాటలను ఏకధాటిగా ఆలపించిన మేటి గాయకులు మన బీసీ కృష్ణ , రాష్ట్రస్థాయిలో రాయలసీమ స్థాయిలో జిల్లా స్థాయిలో అనేక బహుమతులు గెల్చుకున్న రంగస్థలం బిల్వ మంగళ పాత్రదారి బీసీ కృష్ణ, ఉభయ ఆంధ్ర రాష్ట్రంలో దాదాపు వందలాది వేదికలపై చింతామణి నాటకం ప్రదర్శించిన ఏకైక మేటినటులు బీసీ కృష్ణ, కళామతల్లి ముద్దుబిడ్డగా, ఎన్టీఆర్ అవార్డు అందుకున్న ఏకైక రంగస్థలం నటులు బీసీ కృష్ణ గారు, హలో బ్రదర్ అని నందమూరి తారక రామారావు లా పలకరించిన ఏకైక వ్యక్తి బీసీ కృష్ణ తన గాత్రంతో నాటి మేటి గాయకులను చిత్తు చిత్తు చేసిన ఘనత మన బీసీ కృష్ణ కే దక్కుతుంది. అందరివాడు, మంచివాడు, మంచి గాయకుడు మా మంచి బిల్వ మంగళ పాత్రధారి మా బీసీ కృష్ణ సంస్మరణ సభ కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారులతో గాయని గాయకులతో, బీసీ కృష్ణను తలుచుకుంటూ ఆయన పాటలను, పద్యాలను గాయనీ గాయకులు ఆలపించారు. ఆంధ్రప్రదేశ్ రజక రాష్ట్ర కార్పోరేషన్ అధ్యక్షురాలు సావిత్రమ్మ ఈ కార్యక్రమానికి హాజరై బీసీ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, కళామతల్లి ముద్దుబిడ్డ మా బీసీ కృష్ణ నటన గానం అభినయం సాటి లేనిదని రంగస్థలం పాత్రలతో రాణించిన ఏకైక వ్యక్తి మన బీసీ కృష్ణ ని మన కర్నూలు వాసి అని అభినందించారు, ఎందరో మహనీయ రంగస్థల కళాకారులు పాల్గొన్న ఈ బీసీ కృష్ణ సంస్మరణ సభ శ్రద్ధాంజలి కార్యక్రమంలో రంగస్థల కళాకారులు పి దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్, నాగ శేషు, ఇబ్రహీం, సిరాజ్, ఘంటసాల గాత్రాలను బీసీ కృష్ణ గానంలో వినిపించారు. ఈ సంస్మరణ సభలో జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, రెండవ బెటాలియన్ డిఎస్పిఎస్ మహబూబ్ బాషా, సయ్యదో షవలీ, సిటి అజయ్ కుమార్, ఎం మనోహర్ బాబు, డి పుల్లయ్య, బుజ్జి, సాంసన్, డాక్టర్ అరుణ కుమారి, వివి రమణాచారి, టి రాజశేఖర్ డి పార్వతయ్య, గాండ్ల లక్ష్మన్న, షేక్షావలి, నజీర్, ముంతాజ్, టీవీ రెడ్డి, గోవిందరాజులు,కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారులు స్వర్గీయ బీసీ కృష్ణ శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారులకు గాయనీ గాయకులకు కవులకు రచయితలకు గౌరవ సౌమని అన్నారు







## వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 22, (హంస వాయిస్ ): క్రమం తప్పకుండ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డెమో శ్రీనివాసులు శెట్టి తెలిపారు. శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాన్ టన్ పురం పరిధిలోని కొండారెడ్డి నగర్ 101 సచివాలయాల నందు జరుగుచున్నటీకాల కార్యక్రమములో డెమో శ్రీనివాసుల శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ మరియు పిల్లలకు వ్యాదినిరోధక టీకాలు వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తాయని, కాబట్టి తల్లులు తమ పిల్లలకు సమయానుసారంగా వ్యాదినిరోధక టీకాలు వంద శాతం ఇప్పించాలని తెలియచేసారు. దీనివలన భవిష్యత్తులో పిల్లలు ప్రాణంతక వ్యాదుల భారి నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. మీజిల్స్ రుబెల్లా ఎలిమినేషన్ కార్యక్రమములో భాగంగా మీజిల్స్ రుబెల్లా వాక్సిన్ ను బిడ్డకు 9, 16 నెలల వయస్సులో తప్పకుండా వేయించాలని వారు తెలియ చేసారు. గర్బిణీ స్త్రీ ఐరన్, కాల్షియం కలిగిన ఆహార పదార్థాలు అయిన పండ్లు , పాలు, ఆకు కూరలు , గ్రుడ్డు విరివిగా తీసుకోవడం వలన రక్తహీనత గురికాకుండా ఉంటారని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి , ఆరోగ్య కార్యకర్తలు చిన్న భూషమ్మ , ఆశా కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూహెచ్ఓ, సేవలకు పూర్తి సహకారం అందిస్తాం: ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**
ఆంధ్రప్రదేశ్, భారతదేశ వ్యాప్తంగా ఇమ్యూనేజేషన్, డిసిజ్ సర్వేలెన్స్ లో డబ్ల్యూ హెచ్ ఓ చేపట్టే కార్యక్రమాలు విస్తరించాలని, కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు పూర్తి సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం నంద్యాల ఎంపీ కార్యాలయంలో డబ్ల్యూ హెచ్ ఓ అధికారుల బృందం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ గ్రామాలకు, అడవుల్లోని చెంచు బిడ్డలకు డబ్ల్యూ హెచ్ ఓ సేవలు విస్తరించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారం మీ సేవలకు ఉంటుందని, తన సహకారం కూడా ఉంటుందని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లాలో డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు తన సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డబ్ల్యూ హెచ్ ఓ ఎన్ పి ఎస్ ఎన్ ఎస్ఆర్టిఎల్ డాక్టర్ సందీప్ పాటిల్, గుంటూరు ఎస్ఎంఓ డాక్టర్ భవాని, కర్నూలు ఎస్ఎంఓ డాక్టర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**
ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తాతిరెడ్డి శివలక్ష్మమ్మ అను భాధితురాలుకు శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 98,0395 వేల చెక్కును భాధితురాలికి అందించారు. పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని, సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ వెంటనే మంజూరు చేస్తూ భాధితులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## ఈ నెల 24న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**


**కర్నూలు ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):** ఈనెల 24 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమం జరుగుతుందని, అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఊట కాల్వ సమస్య పరిష్కరించాలని ఎంపీ

# డాక్టర్ బైరెడ్డి శబరి కి రైతుల వినతి

**- రైతులను కష్టపెడితే ఊరుకునేదిలేదు.**

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**
నంద్యాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేదిలేదని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలం బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల్లోని ఊట కాల్వ శిదిలావస్థకు చేరుకోవడంతో మా గ్రామాలకు కేసి కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీరు, తాగు నీరు అందడం లేదని, ఊట కాల్వ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యలు విన్న వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి కేసి కెనాల్ ఈ ఈ ప్రతాప్ తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల ప్రజలను ఇబ్బందిపెట్టే, నష్టం కలిగించే ఊట కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని, 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకుంటే తాను ఊట కాల్వ వద్దకు వెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఈ ఈ కి స్పష్టం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీ శబరికి వినతి పత్రం అందించిన బత్తులూరు గ్రామ పెద్దలు కె. చిన్న వెంకటసుబ్బారెడ్డి, పార్థసారథిరెడ్డి, ఇరిగెల మహేశ్వరరెడ్డి, బి. నాగశేషుడు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్





**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**

**మహానంది, ఫిబ్రవరి 22(హంస వాయిస్):**
ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. అలాగే మహానంది టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో నీటి కొళాయిలకు లేక నేటి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు అర్జీ ఇచ్చారు, గాజులపల్లె టిడిపి నాయకులు గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో,గాజులపల్లె గ్రామంలోని మెట్ట యందు డ్రైన్లు సరిగ్గా లేక,డ్రైనేజీ మురుగునీరు ముందుకు పారే విధంగా లేకపోవడంతో, ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, మహాదేవపురం రోడ్డు యందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు రోడ్డుపై నిలబడి ఇబ్బందులు పడుతున్నామని,రోడ్డుకు, డ్రైన్లకు నిధులు మంజూరు చేసి, సమస్యలను పరిష్కరించాలని స్థానికుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్తర రవి స్వామి ఆధ్వర్యంలో, బసాపురం గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఉన్న పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, ఏపీవో మనోహర్, ఆర్ ఐ సుబ్బారావు, సర్పంచ్ అస్లాం భాష, చింతం క్రాంతి కుమార్(తెలుగు గంగ డిస్ట్రిబ్యూటీ ప్రాజెక్ట్ చైర్మన్), టిడిపి నేతలు బుడ్డా శ్రీనివాస్ రెడ్డి, నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున, పాశం రాజా, సుదర్శన్ రెడ్డి,జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున, గోపవరం రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అమ్మవారికి పట్టు వస్త్రాలు



**మహానంది, ఫిబ్రవరి 22(హంస వాయిస్): మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి అలంకరించుటకు, పట్టు చీరలను భక్తితో అందజేశారు. శనివారం హైదరాబాద్కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.**




## ఈనెల 24న మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్

**కర్నూలు, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**
ఈనెల 24.వ తేదీ ఏపీ.మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల అమలు చేయాలని ఈరోజు 9వ డివిజన్లో కార్మికులతో సమావేశం ఉదయము జరిగినది ఈ సందర్భంగా ఏఐటియుసి.నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికులకు సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కార్మికులు రావాల్సిన సబ్బులు కొబ్బరి నూనె రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది కానీ రద్దుచేసిన ఈ ప్రభుత్వం ఆప్కాస్ తరహాలో మంచి నిర్ణయం తీసుకొని ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులకు నెల నెల సక్రమంగా జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని వారు.పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాబూలాలు నాగశేషులు అయ్యరాజు ఏసన్న భాస్కర్ శివ తదితరులు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ పథకా లను వెంటనే అమలు చేయాలి: జై భీమ్ యువత ఫౌండేషన్

**పత్తికొండ ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):** ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆవుల సోమన్న శనివారం తాసిల్దార్ ఎం.ఏ.రమేష్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆవుల సోమన్న మాట్లాడుతూ ప్రభుత్వం రాకముందు ప్రజలకు విద్యార్థులకు మాయ మాటలు చెప్పి సూపర్ సిక్స్ పథకాలని అమలు చేస్తానని మాట ఇచ్చి ప్రభుత్వం వచ్చిన తరువాత పథకాలను అమలు చేయడంలో విఫలమైంది ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో ధర్నాలు ఉద్రిక్తతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో నాయకులు హాజి,అవినాష్, సతీష్,సవారి,తదితరులు పాల్గొన్నారు



# రిలయన్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం





**- విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి**

**కర్నూలు, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**
దేశంలో ప్రఖ్యాతిగాంచిన కార్పొరేట్ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి సామాజిక సేవలు అభినందనీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. స్థానిక నంద్యాల రోడ్డులో ఉన్న విజ్ఞాన పీఠం అనాధ పిల్లల శిశు మందిరంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిల్లలకు మేధో శక్తిని పెంపొందించే పలు రకాల కిట్లను ఆయన పిల్లలకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు రిలయన్స్ ఫౌండేషన్ పంపిణీ చేస్తున్నటువంటి ఈ కిట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. వ్యాపార, పారిశ్రామిక రంగంలో ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకున్న రిలయన్స్ సంస్థ దేశంలో ప్రతి ఒకరు బాగుండాలి ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలి అన్న సదుద్దేశంతో ఫౌండేషన్ ద్వారా చేపడుతున్నటువంటి కార్యక్రమాలు ఎంతో అభినందించదగ్గమని, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేవని అభివర్ణించారు. ఇలాగే ఇక ముందు ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు రిలయన్స్ ఫౌండేషన్ విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షిస్తూ, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు వినోద్, శ్రీనివాసరావు, విహెచ్పి నాయకులు మద్దిలేటి, వ్యాస రాజ్, విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పెద్ద బ్రహ్మనందీశ్వరుడికి ఆహ్వానం





**మహానంది, ఫిబ్రవరి 22(హంస వాయిస్):**
మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెళ్లి పెద్దగా వ్యవహరించేందుకు బ్రహ్మనంద ఈశ్వరుడికి ఆహ్వానించేందుకు శ్రీ కామేశ్వరి సహిత మహానందిశ్వర స్వామి శనివారం సాయంత్రం నంద్యాల కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మనందం ఈశ్వర స్వామి దేవస్థానం ఈవో వేద పండితులు పూర్ణకుంభంతో మేళ తాళాలతో స్వామివారికి ఘనంగా ఆహ్వానం పలికారు లక్ష్మీ గణపతి దేవస్థానం లో విడది లో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా మహానందిసరం కళ్యాణం పెళ్లి పెద్దగా వ్యవహరిస్తున్న బ్రహ్మనందీశ్వర స్వామిని గత కొన్ని శతాబ్దాలుగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలో శ్రీ బ్రహ్మనందం ఈశ్వర స్వామి, శ్రీ కామేశ్వరి సైత మహానందీశ్వర స్వాములకు గ్రామోత్సవం నిర్వహించి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి ఆయన వెంట మహానందికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి, ఆల ఏఈఓ మధు, వేద పండితులు రవిశంకర్ అవదాని, శాంతిరాం బట్, నాగేశ్వర శర్మ, హనుమంత రాయి శర్మ , ఆర్.ఏస్. శ్రీను, శశిధర్ రెడ్డి, లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2,ఎగ్జామ్స్ లో ఉన్న రోస్టర్ పాయింట్స్ ను సవరించాలి : ఏఐవైఎఫ్




**కర్నూలు ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):**
ఫిబ్రవరి 23 న జరిగే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలనీ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు శనివారం నాడు స్థానిక సిఆర్ భవన్ ఉంది జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన గ్రూపు 2 పరీక్షలో పోస్టర్ లో జరిగిన తప్పిదాలను సరిచేసి మరొకసారి గ్రూప్2 పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రోస్టర్ లోపాల కారణంగా అనేక మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత పరీక్షా విధానంలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయని, వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థులు తీవ్ర ఆందోళన చేస్తా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ చైర్మన్ స్పందించకుండా పరీక్షలు నిర్వహించి తీరుతామని చెప్పడం అభ్యర్థులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుందని నిబంధనలకు విరుద్ధంగా రోస్టర్ అమలు చేయడం వల్ల, కొంతమంది అర్హత ఉన్న అభ్యర్థులు అన్యాయానికి గురయ్యారని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఏండ్ల తరబడి ఈ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసి ఎగ్జామ్ రోస్టర్ లో తప్పులు ఉన్నప్పటికీ వాటిని సరి చేయకుండా ఎగ్జామ్ నిర్వహిస్తాం అనడం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడమే అవుతుందని వారు మండిపడ్డారు న్యాయం చేయాల్సిన న్యాయ స్థానమే న్యాయబద్ధంగా తీర్పుని ఇవ్వకుండా స్పష్టత లేకుండా ఎగ్జామ్ నిర్వహించండి అనడం ఎంతవరకు భావ్యం అన్నారు అభ్యర్థుల రోదన పట్టించుకోని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలి, ఏపీపీఎస్సీ ఛైర్మన్ గారు పునరాలోచించాలి. తప్పులను సరిదిద్దకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్2 పరీక్షలపై స్పష్టత ఇవ్వాలని, కొత్తగా పరీక్ష నిర్వహించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి నగర కార్యదర్శి బీసన్న, నగరనాయకులు చంటి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు




## రాజీవ్ గృహకల్ప కు
# మరమ్మతులు చేపట్టాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

**కర్నూలు, ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):**

శిథిలావస్థకు చేరుకున్న రాజీవ్ గృహకల్పలో మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప ను సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య నాయకత్వం సందర్శించి అక్కడున్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది మొదటిసారి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో నిర్మాణం చేయడం జరిగినది రాజీవ్ గృహకల్ప ను నిర్మాణం చేసి 20 సంవత్సరాలు కూడా గడవకముందే శిథిలావస్థకు 28 అపార్ట్మెంట్ల అన్ని కూడా పూర్తిగా పెచ్చులు ఊడిపోయి ఎప్పుడు కింద పడిపోతాయో తెలియని పరిస్థితిలో అక్కడ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని కావున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడానికి రాజీవ్ గృహకల్ప ప్రజల చేత సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య

సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ పి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై న్నారు గిడ్డయ్య మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప మొత్తం కూడా రోడ్లు వేసి మురికి కాలువలు వేయకపోవడం ద్వారా వర్షపు నీళ్లన్నీ పునాదులు లోకి వెళ్లడం పిల్లర్లన్నీ కూడా తుప్పు పట్టి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నయని రాజీవ్ గృహకల్ప ను నాసిరకంగా నిర్మాణం చేసిన ఆనాటి కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని తక్షణమే రాజీవ్ గృహకల్ప వాసులందరికీ వ్యక్తిగతంగా ఇండ్ల నిర్మాణం చేసి పేద ప్రజలకు అందించాలని ఈనెల 24వ తేదీ సోమవారం నాడు అమరావతి లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గొలుసు పార్థసారథి గారిని కలిసి రాజీవ్ గృహకల్ప వాసుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ పార్టీగా రాజీవ్ గృహకల్ప వాసు న్యాయం జరిగేదాకా సిపిఐ పోరాటం చేస్తుందని మొదటి సంతకం చేసి గృహ కల్ప వాసులకు సిపిఐ పార్టీ సపోర్టుగా ఉంటుందని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు, రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ ,ఎన్ పద్మావతి చంద్ర నాగేష్ స్వామి , రాజీవ్ గృహకల్ప ప్రజలు సంతకాల సేకరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.



## క్రిష్ణగిరి మోడల్ హాస్టల్ నందు
# విద్యార్థినిల అర్ధాకలి ఆర్తనాదాలు

- మోడల్ కళాశాల ప్రిన్సిపల్ మరియు వార్డెన్ లను సస్పెండ్ చేయాలి.
- ఏఐఎస్ఎఫ్ ప్రజాసంఘాల డిమాండ్*.
- పౌష్టికాహారం అడిగితే విద్యార్థులను బెదిరించడం దారుణం
- గుడ్లు, స్నాక్స్, కి సంబంధించినటువంటి టెండర్లను తక్షణమే నిర్వహించాలి*..



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, ఎస్సీ, ఎస్టీ, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో క్రిష్ణగిరి మండలం లోని స్థానిక మోడల్ పాఠశాల కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఎస్టీ నాయకులు ఎరకలి రాజు, బిఎస్పి నాయకులు భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు మాట్లాడుతూ క్రిష్ణగిరి మండలంలో ఉన్నటువంటి మోడల్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర తీరా ఇబ్బందులు ఎదుర్కొంటావున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇదే మండలానికి చెందిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కూడా ఈ మండలానికి కోతవేటు దూరంలో ఉన్నప్పటికీ వారు విద్యార్థులను ఏ మాత్రం పట్టించుకోకపోవడం ధారుణమనివారు అన్నారు. మోడల్ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సమస్యలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఇక్కడ ఉన్నటువంటి ప్రిన్సిపాల్ కానీ వార్డెన్ కానీ విద్యార్థులని ఏ మాత్రం పట్టించుకోకుండా వారికి ఇష్టం వచ్చిన విధంగా విద్యార్థులను వేధిస్తూ ఉన్నారు నిన్నటి రోజున పిడి అదేవిధంగా ఎమ్మార్వో వచ్చి వెళ్లినా కూడా అదే చందంగానే వారు ఉన్నారు. గతంలో కూడా పాఠశాల (హెచ్ఎం) ప్రిన్సిపాల్ విద్యార్థులకు పాఠశాలలో హాస్టల్లో వసతి కావాలి అంటే ముందుగానే డిపాజిట్ల రూపంలో అమౌంట్ కట్టాలి అనే విధంగా 3000 నుంచి 5000 రూపాయలు కట్టించుకున్నారని అలా కట్టించుకొని కొంతమంది పిల్లలకు సీట్లు కేటాయించారని సీట్లు రానటువంటి వాళ్ళు ఇది ఏంటి మేడం అని అడిగితే మీ దిక్కున చోట చెప్పుకోండి మీరు నన్నేం చేసుకోలేరు నాది కడప పులివెందల అనే దురుసుగా మాట్లాడారని ఇది చాలా దారుణమైనటువంటి విషయమని వారు అన్నారు. అదేవిధంగా హాస్టల్లో కూడా కొత్తగా మెనూ పెట్టినా కూడా ఆ మెనూని పాటించకుండా పాత మెనూనే పెడుతున్నామని వారు చెబుతున్నారు పాత మెనూ ప్రకారం కూడా ఉండాల్సినటువంటిది ఏమాత్రం పెట్టకుండా కనీసం పూరి పెట్టే చోటు పొంగలి పెట్టడం చాలా దారుణమైనటువంటి విషయం ఈరోజు ఉదయం కూడా పొంగలి ఏ ఒక్క విద్యార్థి తినక రెండు డబ్బాలకు పైగా వేస్టేజ్ లో పడిందని విద్యార్థులు ఎవరూ కూడా మార్నింగ్ ఏమి తినలేదని చెప్పడం చాలా బాధాకరమైనటువంటి విషయం విద్యార్థులు తినే విధంగా వంటలు చేపించాల్సినటువంటి వార్డన్లు వారి సపరేట్ మెనూ ఏది అయితే తక్కువ రేట్లలో వస్తా ఉందో ఏది అయితే త్వరగా అవుతుందో దాన్నే ఏర్పాటు చేసి విద్యార్థుల కడుపులను కొడతా ఉన్నారు 90 మందికి భోజనాలు చేపించి 120 మంది విద్యార్థులు తినాలని విద్యార్థులకు అరకొర కడుపు నింపుతూ ఉన్నారు ఇలా పెడితే విద్యార్థులకు అపెండెక్స్ వచ్చేటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు అదేవిధంగా జనవరి నుంచి కూడా ఏమాత్రం విద్యార్థులకు గుడ్లు ఇవ్వలేదని ఇది ఏమని ప్రశ్నిస్తే టెండర్లు మారినాయి అని చెబుతున్నారు కావున తక్షణమే టెండర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అమ్మాయిల హాస్టల్ క్యాంపస్ గ్రామానికి సుదూరంగా ఉన్న ప్రాంతమైనప్పటికీ కాంపౌండ్ వాళ్ళు గానీ సీసీ కెమెరాలు గాని లేకపోవడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీసీ కెమెరాలు కాంపౌండ్ వాల్ ని తక్షణమే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థులను చూసుకోవడంలో ప్రిన్సిపాల్ వార్డెన్లు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు గతంలో ప్రిన్సిపాల్ కి వార్డెన్ కి పడక కొద్దిగా విద్యార్థులకు మేలు జరిగినప్పటికీ ఈరోజు ఇద్దరికి పడటంతో ఇద్దరు కుమ్మక్కై విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారు అన్నారు తక్షణమే వీరి ఇద్దరి మీద చర్యలు తీసుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టే విధంగాచర్యలు తీసుకోవాలి. విద్యార్థులని బెదిరిస్తూ వాళ్ల పబ్బం గడుపుకున్నటువంటి వారిని ఇక్కడి నుంచి తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర యాదవ్ సిపిఐ నాయకులు చిన్నమాదులు ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేంద్ర ,మన్సూర్, భాష, సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిది

### జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

**కర్నూలు, ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):**

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.. శనివారం ఉదయం 178 వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్ప స్వాతంత్ర సమరయోధుడు,, గొప్ప విప్లవకారుడు అన్నారు.. మల్లారెడ్డి మరియు సీతమ్మ దంపతుల కుమారుడైన నరసింహారెడ్డి 1806 నవంబర్ 24న నంద్యాలలో రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు.. 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని అయితే అంతకు 10 సంవత్సరాల ముందే 1847లోనే నరసింహా రెడ్డి గారు ఈస్ట్ ఇండియా కంపెనీ మీద తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందన్నారు.. ఈస్ట్ ఇండియా కంపెనీ మీద ఎదురుదాడి చేయడం,రైతులు కట్టే శిస్తుల పై వ్యతిరేక పోరాటం చేయడం ఆ విధంగా విప్లవకారుడిగా ప్రసిద్ధి చెందారన్నారు.... ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రెవెన్యూ శిస్తు కోసం రైతులను పట్టిపీడించడం వీటన్నిటికీ అయిన తిరుగుబాటు చేయడం ద్వారా శిస్తు భరణాన్ని కూడా ఆపారన్నారు... ట్రెజరీ ని ముట్టడించి బ్రిటిష్ అధికారిని హతమార్చడం జరిగిందన్నారు.. అందుకు సంబంధించి అతని మీద కేసు పెట్టి ఉరి తీయడం ద్వారా అతను వీర మరణం పొందారన్నారు... ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఏ మాత్రం భయపడకుండా హక్కుల కోసం పోరాడి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు... ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి పోరాట పటిమ, వీరత్వం, పౌరుషం ప్రతి ఒకరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు... సమాజం కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. స్వప్రయోజనం కోసం కాకుండా దేశం కోసం, సమాజం కోసం ప్రజల సంక్షేమ కోసం తిరుగుబాటు చేసి ప్రాణాలను అర్పించారన్నారు.. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు.. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీమతి బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య లు స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు .. కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు..





## 16వ వార్డు వాసులకు ఇంటి స్థలాలు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలి: సిపిఐ

**కర్నూలు, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మహేష్ అధ్యక్షతన ధర్నా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని బుదువారిపేట వాసులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వ రుణ సాయం చేయాలని సిమెంటు స్టీలు ఇసుక ఫ్రీగా ప్రభుత్వమే సప్లై చేయాలని ధర్నా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ పార్టీగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పోరాటాలు చేస్తూ పేదలందరికీ ఇళ్లు సాధించేంత వరకు పోరాటం చేస్తామని కచ్చితంగా ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదోడికి ఇంటి స్థలం ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా స్థలాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం 37వ సచివాలయం వీఆర్వో గారికి ఇంటి స్థలాల అప్లికేషన్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎం బిసన్న బుధవారపేట వాసులు కల్పన చాముండేశ్వరి మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల సెక్రటరీ కి డాక్టరేట్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 (హంస వాయిస్):** కె.వి సుబ్బా రెడ్డి డిగ్రీ కళాశాల సెక్రటరీ జి. శ్రీకాంత్ రెడ్డి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి .శ్రీనాథ్ రెడ్డిగారు శనివారం తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి రాజస్థాన్ లోని అల్వార్ సన్రైజ్ విశ్వ విద్యాలయం గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ మనీష్ కుమార్ సింగ్ పర్యవేక్షణ లో ఫ్లూయిడ్ డైనమిక్స్ లో ఎంహెచ్డి ఫ్లో ఆఫ్ విస్కో ఎలాస్టిక్ ఫ్లూయిడ్ ఓవర్ ఎన్ అన్ బౌండెడ్ రొటేటింగ్ పోరస్ ప్లేట్ విత్ హిట్ సోర్స్ పోరస్.మీ డియం అనే అంశంపై విస్తృతమైన పరిశోధన చేయడంతో పీహెచ్డి డిగ్రీనిపోందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా , ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ పరిశోధన పై మక్కువతో ఈ అంశంపై పరిశోధన చేశానని తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని డాక్టరేట్ పొందిన శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 (హంస వాయిస్)** : విద్యార్థులు ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని నేషనల్ గ్రీన్ కాప్స్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి అన్నారు ఆళ్లగడ్డ ప్రభుత్వ వైపిపియం ఉన్నత పాఠశాలను ఆమె శనివారము ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో విద్యాబోధన రికార్డులను పరిశీలించారు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని డైరెక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అభ్యసన స్థాయిని పెంచాలి

**అల్లగడ్డ ఫిబ్రవరి 22 (హంస వాయిస్ ):** అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు అభ్యసన స్థాయిని పెంచాలని డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్ రావు సూచించారు శనివారము అల్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జ్ఞానజ్యోతి అంగన్వాడి కార్యకర్తలకు ఐదో రోజు శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యా బోధన చేయాలన్నారు అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వం చేపట్టిన జ్ఞాన జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## విశ్వ హిందు పరిషత్ లో బాధ్యత కలిగిన

# ప్రతి కార్యకర్తకు శిక్షణ అవసరం

**- విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి**


**కర్నూలు ఫిబ్రవరి 22 ( హంస వాయిస్):**




జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్ద గల విజ్ఞాన పీఠం (అరక్షిత శిశు మందిరం) లో విశ్వ హిందూ పరిషత్ 2 రోజులు జిల్లా "అభ్యాస వర్గ" ( శిక్షణా తరగతుల)ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం ఉద్ఘాటన సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ....విశ్వ హిందూ పరిషత్ సంస్థలో బాధ్యతలు తీసుకున్న, శిక్షణా నంతరం బాధ్యతలు తీసుకుంటున్న కార్యకర్తలందరికీ సంస్థ యొక్కవిధి,విధానాలు,లక్ష్యాలు,హిందూ సమాజం కోసం సంస్థ చేసే కార్యకలాపాల అవగాహన కోసం, సంస్థను గ్రామ గ్రామాన విస్తరించడం కోసం ప్రతి జిల్లా,ప్రఖండ, బస్తీ,గ్రామస్థాయి కార్యకర్తలకు రెండురోజుల జిల్లా అభ్యాసవర్గ(శిక్షణా తరగతులు) నిర్వహిస్తున్న ఈ శుభ సందర్భంలో శిక్షణకు వచ్చిన కార్,కర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య మాట్లాడుతూ నూతనంగా గ్రామస్థాయి నుండి ఈ శిక్షణా తరగతులకు విచ్చేసిన కార్యకర్తలు రెండు రోజులపాటు ఇక్కడ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో శ్రద్ధతో ఇక్కైకడ చెప్పిన ప్రతి విషయాన్ని రాసుకుని, శిక్షణ పూర్తి అయిన తరువాత మీ మీ కార్యక్షేత్రాలలో విశ్వ హిందూ పరిషత్ కార్యకలాపాలను విస్తరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళిగి వ్యాసరాజ్,రాష్ట్ర సహకార్యదర్శి యస్.ప్రాణేష్, అభ్యాసవర్గ అధికారి అనంత విశ్వ ప్రసాద్, కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ. మద్దిలేటి, జిల్లా కార్యదర్శి, అభ్యాసవర్గ వ్యవహార కర్త మాళిగి భానుప్రకాష్,సహకార్యదర్శి శిక్షణా తరగతుల పర్యవేక్షకులు గూడూరు గిరిబాబు ,వ్యవస్థా ప్రముఖ్ ఈ పూరి నాగరాజు, అయోధ్య శ్రీనివాస రెడ్డి, ఈ పూరి లక్ష్మి, మాళిగి పావని, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి

**నంద్యాల ఫిబ్రవరి 22 ( హంస వాయిస్) :**



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగనిరతిని డిఆర్ఓ రాము నాయక్ కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, తిరుపం రెడ్డి, సాయిరాం రెడ్డి, శివకుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సాంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలో బ్రిటిష్ వారు చేసిన మార్పులకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి నిరసన తెలిపారన్నారు. 1806 నవంబర్ 24న కర్నూలు జిల్లాలోని రూపన గుడిలో జన్మించి స్వాతంత్ర సాధన కోసం బ్రిటిష్ పాలకులతో వ్యతిరేకంగా పోరాటం చేసి 1847 ఫిబ్రవరి 22న వీరమరణం పొందారన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎంపీపీ

**- సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ**

**పత్తికొండ ఫిబ్రవరి 22 (హంస వాయిస్)**



ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ నారాయణదాసు, తహసిల్దార్ ఎంఏ.రమేష్ లు అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన నిర్వహించారు.ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశాలకు అధికారులు హాజరు కాకపోతే ఎలా అని,సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల న్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 11:30 అయినా ప్రారంభం కాకపోవడంతో పలువురు ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సువర్ణ లత,వైస్ ఎంపీపీ లు బలరాముడు,రంగమ్మ, ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై కక్ష్య సాధింపు చర్యలు ఆపాలి

**కర్నూలు, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**

నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది పోలీసు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ అన్నారు. పత్తికొండ లో పేకాట పెరిగిపోతుందని వార్తలు రాసిన జర్నలిస్టులను టార్గెట్ చేసి వివిధ కారణాలతో కేసులు నమోదు చేయడంపై శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పత్తికొండ లో నాలుగు నెలల క్రితం జోరుగా పేకాట జరుగుతోందని కొంత మంది రిపోర్టర్లు కథనాలు రాశారన్నారు. అయితే మనసులో ఉంచుకొని స్థానిక పోలీసులు ఒక్కొక్క జర్నలిస్టు పై కేసు నమోదు చేస్తున్నారని అన్నారు. 5 రోజుల క్రితంసాలు రంగడు అనే హంస వాయిస్ దినపత్రిక రిపోర్టర్ మూడేళ్ల క్రితం ఓ వ్యక్తికి బ్యాంక్ ద్వారా ఇంటి లోన్ మంజూరు చేయిస్తే.. ఇప్పుడు రూ.2 లక్షలు డ్రా చేసుకొని వాడుకున్నారని ఫిర్యాదు చేయించడం, పోలీసులు వెంటనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేవలం పేకాట పెరిగి పోయిందని, ఓ పోలీసులు అధికారి అండదండలు అందిస్తున్నారని వార్తలు రాసినందుకు మనసులో పెట్టుకొని ఇలా కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. అంతేకాక మరో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నారని, వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల మీద నమోదు అయినా కేసులపై పూర్తి స్థాయిలో విచారించి న్యాయం చేయాలని కోరారు. వార్తలు రాసే ప్రతి జర్నలిస్టు పై కేసులు పెడితే నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే పరిస్థితి ఉండదన్నారు. కనుక వార్తలు స్వేచ్ఛగా రాసే పరిస్థితి కల్పించాలని కోరారు.

**ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీని ఆవిష్కరించిన ఎస్పీ:**

ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 2025 డైరీని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. జర్నలిస్టులు అంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి కలవచ్చు అన్నారు. పోలీసులు తప్పకుండా జర్నలిస్టులకు అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ లు గౌస్, శ్రీనివాస్ నాయక్, 99టీవీ స్టాఫ్ రిపోర్టర్ మస్తాన్, భాస్కర్, సిరిగిరి మద్దిలేటి, గుండ్ల మల్లపురం మధు, వీడియో జర్నలిస్టు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి జర్నలిస్ట్ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూలు, ఫిబ్రవరి 22(హంస వాయిస్):**

ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ తెలిపారు. శనివారం సమాచార శాఖ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రామ్ కార్డు ప్రయోజనాలు వర్తించే భీమా మరియు నగర కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివ శంకర్ అధ్యక్షత నిర్వహించారు. సమావేశానికి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ,లేబర్ అఫిసర్ రామ్ ప్రసాద్,ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్, జిల్లా కన్వీనర్ నాగేంద్ర లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.డి జయమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం చాలా పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని తెలుసుకుని ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వృత్తి రీత్యా జర్నలిస్ట్ లు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగిన ఇన్సూరెన్స్ సౌకర్యం పొందేలా ఉంటుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ శ్రామ్ కార్డు పేద ,మధ్య తరగతి వారు 16 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు కలిగి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లించకుండా, పీఎఫ్, ఈ ఎస్ ఐ లేని ప్రతి ఒక్కరు దీనికి అర్హత కలిగిన వారని అసంఘటిత కార్మికులుగా ఉండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దీనివలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయితే ఒక లక్ష ,ప్రమాదంలో మరణిస్తే 2 లక్షలు, పూర్తిగా అంగవైకల్యం సంభవిస్తే 2 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉందన్నారు. వీటికి దరకస్తూ, మరియు పాలసీ పొందడం అంత కూడా ఆన్ లైన్ లో వెసులుబాటు కల్పించారన్నారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు బసప్ప, శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ గుప్తా, జిల్లా నాయకులు బ్రహ్మయ్య, రాజశేఖర్ నాయుడు, పాణ్యం కార్యదర్శి సుజాత, కోశాధికారి మధు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు బాబు, పరుశురాం, నాయకులు నర్సిరెడ్డి, శ్రీరామ్, సాక్షి సబ్ ఎడిటర్స్ గిరిబాబు, రహమతుల్లా, ఓబయ్య, జర్నలిస్ట్ లు శ్రీనివాసులు, రామకృష్ణ, రఫీక్ బాషా, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సాంప్రదాయాలను

# యువత కొనసాగించాలి

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 22 (హంస వాయిస్):**

ఆర్యవైశ్య సాంప్రదాయాలను నేటి యువత కొనసాగించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు. శనివారం టీజీ వెంకటేష్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో ఉన్న ఆర్య ఫంక్షన్ హాల్ లో కర్నూలు ఆవోప ఆధ్వర్యంలో టి జి లక్ష్మీ వెంకటేష్ ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య యువతీ యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిజిస్టర్ చేసుకున్న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ మాట్లాడుతూ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆయన సతీమణి టీజీ రాజ్యలక్ష్మి లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కులమతాలు రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు .ఆయన సహకారంతో అవోప ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సామాజిక వర్గంలో క్రమశిక్షణ అధికంగా ఉంటుందని, నేటి యువత ఆ సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు .ఆర్యవైశ్య సామాజిక వర్గంలోని ప్రస్తుత యువత తల్లిదండ్రుల మార్గదర్శనంలో ముందుకు సాగాలని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పాశ్చాత్య ధోరణి అధికంగా ఉందని దాని ప్రభావం మన దేశంలో కూడా ఉన్న నేపథ్యంలో యువత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు .తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెద్దవారిని చేస్తారని, అలాంటి పిల్లలు బాధ్యతగా మెలిగి జీవితంలో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలని సూచించారు. చాలామంది యువత తల్లిదండ్రుల మాట కాదని సొంత ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని ఆయన వివరించారు. ఎవరైనా వివాహం చేసుకునే సందర్భంలో తాము చేసుకునే వ్యక్తి అన్ని విధాల ఆమోదయోగ్యుడై ఉండేలా చూసుకోవాలన్నారు.అవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమందికి వివాహాలు జరిగేలా చేయడం అభినందనీయమని స్పష్టం చేశారు .గతంలో అవోపా ఆధ్వర్యంలో జరిగిన వివాహ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమంలో వివాహం చేసుకొని అన్యోన్యంగా జీవిస్తున్న దంపతులను సన్మానించారు. అనంతరం అవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



## వైసిపి అధినేత వైఎస్ జగన్ కు

# కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి

**- వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకర్.**

**కోడుమూరు , ఫిబ్రవరి 22 (హంస వాయిస్ ):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి. రాష్ట్రంలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన వ్యక్తీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే. అలాంటి వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించడంలో విఫలం అయింది. జడ్ ప్లస్ కేటగిరి కలియంచాల్సిన ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికీ కూడా ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్కడ పర్యటించినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎక్కడికి వెళ్ళినా లక్షలాదిమంది జగన్ కొరకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వం లో ఏ పార్టీకి కూడ 40 శాతం ఓట్లు రాలేదు. మూడు పార్టీలు ఏకమైతే ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చింది. కానీ ఒక్క జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే 40 శాతం ఓట్లతో అత్యధిక ప్రజాదరణ పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ మోహన్ రెడ్డి గారికి ఏలాంటి ప్రమాదం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అప్పట్లో ఏ హోదాలో లేకున్నా ఆయన కుమారుడు నారా లోకేష్ కు కూడా వారి పర్యటనల సంధర్భంగా ఎలాంటి రాజకీయం చేయకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ జగనమోహన్ రెడ్డీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. దురుద్దేశ్యంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించకుండా, జడ్ ప్లస్ కేటగిరి భద్రతను తగ్గించటం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రభుత్వము పై నమ్మకం లేనందున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని కోరుతూ డిమాండు చేశారు.

